ChimataMusic.com
Patha Patala Parnasala

# సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

చిత్రం: కృష్ణార్జునులు (1982)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: సత్యం

గీత రచయిత:

---

పల్లవి:

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

ఆహో..ఆహాహో..హొహహో.. హొహహో.. హో

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

జీవన సంగీతంలో తొలి పల్లవిగా తను మారి

శృతి నీవు అంది.. లయ నేను అంది..

కనుచూపే కళ్యాణమంది.. కనుచూపే కళ్యాణమంది

ChimataMusic.com
Patha Patala Parnasala

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

చరణం 1:

నా మధుమాసాల ఉదయినిగా.. నా మందహాసాల మధువనిగా

ఆ హో హ.. ఆ హో హ.. హో హ హో హ హ

నా మధుమాసాల ఉదయినిగా.. నా మందహాసాల మధువనిగా

చిరుకాటుకలద్దితే చీకటిగా

ఆ హో హ ఆ ఆ ఆ ఆ హ

చిరుకాటుకలద్దితే చీకటిగా

సిరిమల్లె తురిమితే పున్నమిగా

స్వరమైతే నీవు జతి నేను అంది..

మనసంటే మాంగల్యమంది.. మనసంటే మాంగల్యమంది

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

చరణం 2:

ఆ రూపు లావణ్య సుమలతిక.. ఆ చూపు కైలాస హిమకళిక
ఆహా..ఆహాహా..హాహాహా.. హాహాహా.. హా
ఆ రూపు లావణ్య సుమలతిక.. ఆ చూపు కైలాస హిమకళిక
ఉలి చూపు తగిలితే శిల్పముగా
ఆ హా హ ఆ ఆ ఆ ఆ హ
ఉలి చూపు తగిలితే శిల్పముగా
చెలి తాను కదిలితే నాట్యముగా
భావాలు నీవి.. రాగాలు నావి..
సగమైతే జగమూగునంది.. సగమైతే జగమూగునంది..

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి
ఆహా..ఆహాహా..హాహాహా.. హాహాహా.. హా
జీవన సంగీతంలో తొలి పల్లవిగా తను మారి
శృతి నీవు అంది.. లయ నేను అంది..
కనుచూపే కళ్యాణమంది.. కనుచూపే కళ్యాణమంది

సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి
ఆహా..ఆహాహా..హాహాహా.. హాహాహా.. హా
సుందర బృందావనిలో ఈ సుందరి సుమ సుకుమారి

ChimataMusic.com
Patha Patala Parnasala